నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 350 | ఆదివారం, 17 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## సాన్వీరెడ్డిని అభినందించిన సీఎం, డిప్యూటీ సీఎం



**నేరేడుచర్ల, వాస్తవ తెలంగాణ** సీబీఎస్సీ పదో తరగతి పలితాల్లో స్టేట్ టాపర్ గా నిలిచిన బీరవోలు సాన్విరెడ్డిని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అభినందించారు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన కట్టా వెంకటరెడ్డి విజయలక్ష్మి మనవరాలు బీరవోలు సాన్విరెడ్డి సీబీఎస్సీ పదో తరగతి ఫలితాల్లో స్టేట్ టాపర్గా నిలవడంతో శుక్రవారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కులు శాన్విరెడ్డిని శాలువతో సత్కరించి అభినందించారు. రానున్న రోజులో మరిన్ని విజయాలు సాధించాలని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, విద్యార్థి తల్లిదండ్రులు బీరవోలు విక్రమ్ రెడ్డిలు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జిల్లా వాస్తవ తెలంగాణ** నాగర్ కర్నూల్ జిల్లాలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, డీఎంహెచ్వో పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యాధి కారులు, ఆరోగ్య శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి ఆసుపత్రుల స్థితిగతులు ఆసుపత్రుల సేవలు స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, ప్రయోగశాల పరీక్షలు, పారిశుధ్య పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ క్షుణ్ణంగా ఆరా తీశారు. ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం



వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా మెడికల్ కళాశాల వసతులు వైద్య ఆరోగ్యశాఖలో నిర్మిస్తున్న భవనాల స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, డిఎంహెచ్వో రవి నాయక్, వైద్య విధాన పరిషత్ వైద్యులు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను బర్తరప్ చేయండి..ప్రధానికి కవిత లేఖ



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు."కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, డిసెంబర్ 31, 2025న మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఘటన జరిగినట్లు ఆరోపణలున్నాయి. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం .... జూన్ 2025 నుంచి భగీరథ్, బాలికను గ్రూమింగ్ చేసి, మద్యం తాగించి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. మొదట ఐపీసీ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో సెక్షన్లు 11/12 కింద కేసు నమోదై, తర్వాత బాలిక స్టేట్‌మెంట్ ఆధారంగా అగ్రవేటెడ్ పెనిట్రేటివ్ అసాల్ట్ (POCSO సెక్షన్ 5(l) r/w 6) కింద అప్‌గ్రేడ్ చేశారు.

## నీట్ రద్దు..NTA కార్యాలయం ఎదుట విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ:** ఈనెల 3న నిర్వహించిన నీట్ –యూజీ పరీక్ష రద్దైన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లో పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు చేసి రీ ఎగ్జామ్ నిర్వహిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. వచ్చే నెల జూన్ 21న రీ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. నీట్ పేపర్ లీక్‌జీపై దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు, తల్లిదండ్రులు భగ్గుమంటున్నాయి. మోడీ సర్కార్ నిర్లక్ష్యంతో పదే పదే నీట్ పేపర్ లీక్ అవుతుందని మండిపడుతున్నాయి. తాజాగా ఢిల్లీలో చీూా ఆఫీస్ ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. చీూాను రద్దు చేయాలని, విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయాలని NSUI డిమాండ్ చేసింది. మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసనకారులు నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.



వారందర్నీని పోలీస్ వ్యాన్ లోకి ఎక్కించి స్థానిక పీఎస్‌లకు తరలించారు.

## కాప్రా డిసి శ్రీహరి ఆధ్వర్యంలో నగరం పరిశుభ్రతకు ప్రత్యేక సమావేశం..

2

## మోడీ సర్కార్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** కేంద్రంలోని మోడీ సర్కార్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఆరోపించారు. ముఖ్యంగా, కేంద్రం తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని, ఇది అనేక రంగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఫైర్ అయ్యారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన 10 రోజుల్లోనే ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనని విమర్శించారు. పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని జవీ రేవంత్ డిమాండ్ చేశారు.

## పేదలకు అధునాతన వైద్యమందించడమే కేసీఆర్ లక్ష్యం

**జూబ్లీహిల్స్: వాస్తవ తెలంగాణ** పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా అధునాతన వైద్యం అందించాలనే సంకల్పంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురుగా నిర్మాణం పూర్తి చేసుకున్న వెయ్యి పడకల టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. చెస్ట్ ఆస్పత్రి పరిధిలోని 53 ఎకరాల స్థలంలో అధునాతన వైద్య సదుపాయాలతో ఆస్పత్రి నిర్మాణానికి కేసీఆర్ పునాదులు వేసారని గుర్తు చేశారు. ప్రస్తుతం 22 ఎకరాల్లో ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. రూ. 1200 కోట్లతో నిర్మించిన ఈ ఆస్పత్రిలో వెయ్యి పడకలు, మూడు బ్లాకులు, 300 ఐసీయూ బెడ్లు, రోగుల సహాయకుల కోసం 200 పడకల ధర్మశాల ఏర్పాటు చేసినట్టు వివరించారు. అదనంగా 16 ఆపరేషన్ థియేటర్లు, ఎంఆర్ఐ యంత్రాలు, రేడియాలజీ, క్యాథ్‌ల్యాబ్ బ్లాకులు ఏర్పాటు చేశారని తెలిపారు. డబ్బులు చెల్లించి వైద్యం పొందే వారి కోసం 30 ప్రత్యేక సూట్స్ నిర్మించారని, వెయ్యి కార్లు నిలిపే పార్కింగ్ సదుపాయం కూడా కల్పించినట్టు చెప్పారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాన్ని పూర్తి చేయడం లో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా పనులు పూర్తవడం సంతోషకరమన్నారు. ఆస్పత్రిలో ఇంకా కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారని, వాటిని కూడా త్వరగా పూర్తి చేసి వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి జిల్లాలోనూ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 350 బస్తీ దవాఖానాలు ప్రారంభించామని, హైదరాబాద్‌లో ఇలాంటి నాలుగు టిమ్స్ ఆస్పత్రులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# లక్ష్మీ సుదర్శన యాగంలో భక్తులు పాల్గొనండి

★లక్ష్మీ సుదర్శన యాగం విశిష్టత
★బ్రహ్మశ్రీ మలమంచి గురురాజ్ శర్మ






**నారాయణఖేడ్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో జేష్ఠ అధిక మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 18వ తారీకు నుండి జూన్ 15వ తారీకు వరకు కొనసాగే శ్రీ లక్ష్మీ సుదర్శన యాగానికి సర్వం సిద్ధమయ్యాయని వైభవంగా నిర్వహించనున్నట్లు పురోహితుల బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహతి జ్యోతిష్యాలయంలో రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో వైభవంగా నిర్వహించనున్నామన్నారు. పై కార్యక్రమంలో భక్తులు నెలరోజులపాటు ప్రతిరోజు నిర్వహించే హోమ కార్యక్రమంలో దంపతులు, సాయంత్రం ప్రత్యేకంగా మహిళలచే కుంకుమాభిషేకం,లలితా సహస్రనామం కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు మహా అన్న ప్రసాదం స్వీకరించాలని తెలిపారు.

**లక్ష్మీ సుదర్శన యాగం విశిష్టత బ్రహ్మశ్రీ మలమంచి గురురాజ్ శర్మ**

సుదర్శన యాగం అనేది శ్రీ మహావిష్ణువు యొక్క దివ్యాయుధమైన సుదర్శన చక్రంకు చేసే పవిత్రమైన హోమం. ఈ యాగం ద్వారా భక్తులు ఆరోగ్యం, శాంతి, రక్షణ మరియు ఐశ్వర్యం పొందుతారని నమ్మకం,దుష్ట శక్తులు, నెగటివ్ ప్రభావాలు తొలగుతాయి.కుటుంబంలో శాంతి, సౌఖ్యం పెరుగుతుంది.ఆరోగ్య సమస్యలు తగ్గి ఆయురారోగ్యం కలుగుతుంది.వ్యాపారం, ఉద్యోగం, విద్యలో అభివృద్ధి కలుగుతుంది.గ్రహ దోషాలు, అపమృత్యు భయాలు తగ్గుతాయని విశ్వాసం ఇంటిలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుంది

**ఆధ్యాత్మిక ప్రాముఖ్యత:** సుదర్శన చక్రం ధర్మాన్ని కాపాడే దైవశక్తికి ప్రతీక.ఈ యాగం ద్వారా మనస్సుకు ప్రశాంతత, భక్తి, ధైర్యం పెరిగి మనిషి తన జీవితాన్ని ఆనందమయం చేసుకోవచ్చని బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ తెలిపారు.

# నారాయణఖేడ్ లో పరిశ్రమలు స్థాపించండి




**నారాయణఖేడ్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో రూరల్ ఇండస్ట్రియల్ పాలసీలో భాగంగా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఏర్పాటుచేసిన కేజేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గం పలు రకాల పరిశ్రమలు స్థాపించడానికి అనువైన స్థలమన్నారు.ఈ ప్రాంతంలోతక్కువ ధరలో భూములు,ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో ఉంటుందని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి 371 డి ఆర్టికల్ వర్తింపజేసేలా ప్రభుత్వం చొరవ చూపి ఇండస్ట్రియల్ కారిడార్ గా విస్తరింపజేయాలన్నారు.

# కాప్రా డిసి శ్రీహరి ఆధ్వర్యంలో నగరం పరిశుభ్రతకు ప్రత్యేక సమావేశం..

★చెత్తా సేకరణకు అధికారులతో సమాలోచనలు,సూచనలు
★పాల్గొన్నా శానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం నగరంలో చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేసి నగరాన్ని అశుభ్రం చేసే విధానానికి స్వస్తి చెప్పడానికి నగరాన్ని శుభ్రంగా ఉంచడానికి కొన్ని సూత్రాలు మరియు నిబంధనలు పాటించాలని తెలిపిన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు,కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్ 2025 ఇంప్లిమెంటేషన్ లో భాగంగా కాపుర సర్కిల్ కార్యాలయంలో సానిటరీ జవాన్లకు మరియు రామ్ కి సర్కిల్ ఇంచార్జ్ మరియు సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బందికి తెలియజేసిన విషయాలు ఇప్పటినుండి ప్రతి ఇంటి నుండి మరియు వ్యాపార స్థలాల నుండి యజమానులు చెత్తను నాలుగు భాగాలుగా వేరు చేయవలెను1) తడి చెత్త2) పొడి చెత్త3) సానిటరీ వ్యర్థాలు, అనగా పిల్లలు మరియు వృద్ధులకు మరియు మహిళలు వాడి పడేసే సానిటరీ ప్యాడ్లు 4) హజార్డస్ వేస్ట్ అనగా పగిలిన అద్దాలు వాడి పడేసిన సిరంజులు సూదులు మొదలగునవి ఈ విషయమై రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి మరియు మహిళా గ్రూపు సభ్యులకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించుట, చెత్తను వేరు చేసిన స్థలం నుండి స్వచ్ఛ ఆటో వారు కూడా అదేవిధంగా చెత్తను విడిగా తీసుకెళ్లి ఏర్పాట్లు చేయడం, అక్కడినుండి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరవేయడం అది డంపింగ్ యార్డ్ కు చేరవేయడం ఈ విధానంలోనే జరుగుటకు మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు బల్క్ వేస్ట్ జనరేటర్స్ కు తెలియజేయవలసిన విషయాలు 1) 100 కేజీల కంటే ఎక్కువ చెత్తాచెదారాన్ని జనరేట్ చేసే వ్యాపార స్థలాలు ఇతరత్రా ఎవరైనా కూడా ఈ కోవలోకి వస్తారు మరియు 20 వేల ఎస్ఎఫ్టి విస్తీర్ణం కలిగిన వ్యాపార స్థలాలు, నీటిని 40000 గ్యాలన్ల కంటే ఎక్కువ వాడే వ్యాపార స్థలాలు, ఉదాహరణగా ఫంక్షన్ హాల్స్ గోడౌన్స్ షోరూమ్స్ ఈ విభాగంలోకి వస్తాయి వీరు తప్పనిసరిగా బల్క్ జనరేటింగ్ వేస్ట్ లో భాగంగా మున్సిపల్ నిర్ణయించిన ఏజెన్సీ వారికి డబ్బు చెల్లించి ఈ వ్యర్థాలను అప్పగించాలి. ఇవి గుర్తించడానికి పారిశుద్ధ్య సిబ్బంది వెంటనే సర్వే చేపట్టి లిస్టు తయారు చేయాలి. రామ్ కి సంస్థ వారు నగరంలో జీవీపీల వద్ద జమాయే చెత్తాచెదానాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఈ కార్యక్రమంలో డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ రామ్ కి సర్కిల్ ఇంచార్జ్ నవీన్ రెడ్డి మరియు సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

# శని అమావాస్య సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానమును సందర్శించిన పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా ఏడాకులపల్లి గ్రామంలో అమావాస్య సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు శ్రీ శ్రీ శ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శనిఅమావాస్య పర్వదినం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. భక్తులతో కలిసి పులిమామిడి రాజు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వారి మిత్రులు నర్సింలు గోల్డుస్మిత్, బగిలి విష్ణు, భక్తులు పాల్గొన్నారుఆలయ పరిసరాల్లో భక్తివాతావరణంనెలకొంది.అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని పాల్గొన్నారు.

# శని అమావాస్య సందర్భంగా దేవస్థానము స్వామివారి దర్శించుకున్న వీరశైవ లింగాయత్ కార్య నిర్వాహక అధ్యక్షులు అని శెట్టి జయప్రకాష్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో శనీశ్వరుని జయంతి సందర్భంగా అరూర్ లో వెలిసిన శనీశ్వర ఆలయంలో శనీశ్వరునికి అభిషేకము, తైలాభిషేకం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా సలహాదారులు అన్నిశెట్టి జయప్రకాష్ కుటుంబ సభ్యులు అనంతరము జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడుపతి సంతోష్ కుమార్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవస్థాన అర్చకులువారిని ఆశీర్వదించడం జరిగింది.



# కాప్రా చెరువుకు మహర్దశ - రూ. 35 కోట్లు నిధుల మంజూరు.. ప్రజాభివృద్ధి కాంగ్రెస్ తోనే..

## ప్రభుత్వం కాంగ్రెస్ ది.. అభివృద్ధి కాంగ్రెస్ బాధ్యత..!



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా చెరువు అభివృద్ధి 35కోట్లా రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని,మాటలు చెప్పేది కాదు.. చేసి చూపించేది కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధి అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే అభివృద్ధి.తప్పుడు ప్రచారం చేసే తోక పార్టీలు ఎన్ని వచ్చినా.. ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి. నిధులు ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రత్యేకత మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నైజాం అని కాంగ్రెస్ నేతలు అన్నారు. కాప్రా చెరువు అభివృద్ధికి రూ. 35 కోట్లు - రేవంత్ రెడ్డి పాలనలో ఇది ఒక మార్క్ అని మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. మాయ మాటలు చెప్పి మభ్యపెట్టేవాళ్లు ఒకవైపు.. మంచి పనులు చేసి మనసు గెలిచే రేవంత్ రెడ్డి ఒకవైపు అని,ప్రచారం కాదు.. ప్రగతి కావాలి మాటలు కాదు.. మంచి పనులు కావాలి అది ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యం.ప్రజా ప్రభుత్వం - ప్రజల అభివృద్ధే లక్ష్యం కాప్రా చెరువుకు మహర్దశ - రూ. 35 కోట్ల నిధులు మంజూరు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేవి మాటలు కాదు, చేసి చూపే పనులు అని మరోసారి నిరూపించింది అని ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కాప్రా చెరువు అభివృద్ధికి రూ. 35 కోట్లు మంజూరు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధుల మంజూరు వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి నిరంతర కృషి ఉంది. నేతలు కొనియాడారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం కాప్రా చెరువు వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వాకర్స్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్స్ పంపిణీ చేశారు. తప్పుడు ప్రచారాలు చేసే వాళ్లు ఎన్ని కుట్రలు పన్నినా, ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు. ప్రజల నమ్మకం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తోనే ఉంటుంది. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా, ఏ అభివృద్ధి పని కావాలన్నా ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులను నిరభ్యంతరంగా కలవవచ్చు. మీ సమస్య మా బాధ్యత అన్నా విధంగా పరిపాలన కొనసా గుతుంది అని స్థానిక కాంగ్రెస్ నేతలు,నా యకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,పావని రెడ్డి ,అంజి రెడ్డి ,రాజేందర్ ,సీతారాం రెడ్డి,కాప్రా, ఏ ఎస్ రావు నగర్ ,మల్లాపూర్, చెర్లపల్లి,మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు కషెట్టి ప్రసాద్, కోబరినోరి నాగ శేషు,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,పోలేపాక అంజయ్య,కపుర సాయి గౌడ్,కాసుల పోచయ్య గౌడ్,నెమలి అనిల్,యాదగిరి గౌడ్,పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, టిల్లు యాదవ్,అజీజ్, అల్లూరయా, ధాండు మారులి, శ్రీనివాస్ ముదిరాజ్, సురేష్, తానారి శ్రీహరి, సత్యన్నారాయణ, బాబు రావు, పెద్ది శ్రీను,పెద్ది నాగరాజు,మల్లా రెడ్డి, శ్రీహరి,మల్లికార్జున్, నల్లగొండ సమ్మయ్య, సురేష్ గౌడ్, రమేష్, నరేందర్, మహేష్, శ్రీనివాస్, జోష్, జెమిని, అనిల్ప్రకాష్ రెడ్డి,గోపాల్ యాదవ్, జమీలా బేగం,దంతూరి రాజు గౌడ్,రాజేష్,బాలరాజ్ గౌడ్,పర్వతాలు,మని,జానీ భాయ్,అన్వర్,టిల్లు,నిక్కీ గౌడ్వి,విజయ్ రెడ్డి,శైలజ ,టిల్లు ముదిరాజ్,శ్యామ్, చరణ్, రాకేష్,నవీన్ , శివ,మనోజ్,కాప్రా సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీహరి జగద్గురు పంచాచార్య యుగ మనోత్సవము శ్రీ మహాత్మా బసవేశ్వర జయ తోత్సవవం




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమనోత్సవము, శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతోత్సవాల గోడపత్రిక, కరపత్రం వీరశైవ లింగాత్ సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు వారి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అధ్యక్షులు గందిగా రాజు మాట్లాడుతూ మే 23 వ తేదీన హైదరాబాద్ లో ఆల్ ఇండియా వీరశైవ మహాసభ వారిచే నిర్వహించబడు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమమునకు అధిక సంఖ్యలో పాల్గొని జగద్గురువుల ఆశీర్వదం పొంది కార్యక్రమం జయప్రదం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఆలిండియా వీరశైవ మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుధీర్ కుమార్ పాటల్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని వీరశైవ లింగాయతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు, కార్యనిర్వాక అధ్యక్షులు అని శెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి హైదరాబాదులోఆది జగద్గురు పంచాచార్యయుగమనోత్సవము, శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతోత్సవాల, తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచినటువంటి అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, అధిక సంఖ్యలో వచ్చి గురువుల ఆశీర్వాదాలు పొందగలరని కోరారు ఈ కార్యక్రమంలో , ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్పషాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్,మల్లేశం, వైద్యనాథ్,మరియు మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత అన్నపూర్ణ పల్లవి సంధ్యా రమా స్వాతి శిరీష పల్లవిలలిత సమాజ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



# చర్లపల్లి డివిజన్ లో పర్యటించినా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రెడ్డి

## -ప్రతి సమస్యా కు పరిష్కారం. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కాలనీలో నీటి నిల్వలు, మురుగు పారుదల సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివాసితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి మే 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ మునిసిపల్ వివేకానంద నగర్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం నుండి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులను వేగాంతం చేయాలని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి సర్వీస్ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం జరిగినది , వివేకానంద నగర్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం నుండి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు గల సర్వీస్ రోడ్డు వలన ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ట్రాఫిక్ సి ఐ తిమ్మప్ప, టౌన్ ప్లానింగ్ టీపీస్ మధు, ఎలక్ట్రికల్ ఏ ఈ చైతన్య నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చిరుమర్తి రాజు, రామకృష్ణ నగర్ కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు పురెందర్ రెడ్డి, జి నర్సింగ్ రావు లక్ష్మీనారాయణ కిషోర్ జి ప్రసాద్ వెంకటేశ్వరరావు కె.వి.రావు కొండారెడ్డి డి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## అంజయ్య నగర్ లో సమస్యలపై పాదయాత్ర చేసిన బండి రమేష్




**కూకట్ పల్లి మే 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి నియోజకవర్గం అంజయ్య నగర్ లో శనివారం పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్.కాలనీవాసులు ప్రస్తావించిన త్రాగునీరు రహదారులు కమ్యూనిటీ హాలు పార్కుల అభివృద్ధి శాంతి భద్రతల సమస్య వంటి పలు సమస్యలపై ఆయన అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు ప్రధాన రోడ్లపైనే అక్రమ కార్ పార్కింగ్ పై ట్రాఫిక్ అధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. మూసాపేట వై జంక్షన్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి జేఎన్టీయూ దగ్గర స్కైవాక్ బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. భరత్ నగర్ కూరగాయల మార్కెట్ ఎన్నో ఏళ్లుగా బ్రిడ్జి కింద కొనసాగుతుందని ఈ మార్కెట్ కు ఎమ్మెల్యే స్థలం ఇప్పించలేకపోయాడని రమేష్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ స్థలాలు చెరువులు పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏసీ సి సెల్ నాయకులు, బి సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ను కలిసిన కాలనీ వాసులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం బీరంగుడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బ్రమరాంబిక మల్లికార్జున నగర్ కాలనీ వాసులు మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ను కలిసి కాలనీకి సంబంధించిన గుడి, ట్రాన్స్ ఫార్మర్ మరియు మిషన్ భగీరథ కు సంబంధించిన విషయాల గురించి తెలిపారు. సందర్భంగా దేవానంద్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దేవానంద్ వారికి హామి ఇచ్చారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశైలం శ్రీ సాక్షి గణపతి స్వామివారిని మరియు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈర్ల రాజు ముదిరాజ్. ఈ సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.

## వచ్చే ఎన్నికల్లోప్రధాని అభ్యర్థి రాహుల్

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీనే ప్రధాని అభ్యర్థి అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రతి పాదనను తొలుత కాంగ్రెస్‌పార్టీలో ఆమోదం తీసుకొని, ఆ తర్వాత ఇం డియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీకి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలనే లక్ష్యం మాత్రమే ఉందనీ, ప్రధాని కావాలని ఆయన ఏనాడూ కోరుకోలేదన్నారు. కానీ ఇటీవల వికారాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ జాతీయ శిక్ష?ణా సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని తెలిపారు. శుక్రవారంనాడిక్కడి ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఓ మీడియా సంస్థ నిర్వ హించిన కాన్ క్లేవ్ -2026 లో ఆయన మాట్లాడారు. గాంధీ కుటుం బానికి దేశం పట్ల విశ్వాసం ఉందనీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తో తనకు చొరవ ఉందనీ, అయితే ఎప్పుడు తాను గీతను దాటబోననీ చెప్పారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యు మెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామన్నారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదు అనీ, కానీ తనకు టీడీపీతో ఆ అనుబంధం ఇప్పటికీ ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారనీ, అప్పటి వరకు తాను తెలంగాణలోనే ఉండి, రాష్ట్రం కోసం పనిచేస్తాననీ, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానన్నారు. అక్కడ రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమనీ, ఆయన ఏ బాధ్యత ఇస్తే దాన్ని స్వీకరిస్తానని స్పష్టం చేశారు. 2034 తర్వాత తాను రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండబోననీ, తర్వాతి తరానికి అవకాశం ఇస్తానని తేల్చిచెప్పారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఈ కేసులో చట్టం ఎక్కడా పక్ష?పాతంతో వ్యవహరించట్లేదన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని స్వయంగా విచారణకు పంపితే రాజకీయంగా గౌరవం లభిస్తుందని సలహా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఉన్నందున పోలీసులంతా బందోబస్తు విధుల్లో ఉన్నారనీ, అలాగని ఎక్కడా విచారణ ఆపలేదని వివరించారు. అవసరమైన సాక్ష్యాధారాలన్నీ సేకరించి, నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశామని చెప్పారు. సినిమా వాళ్లు, రాజకీయ నాయకులు ..ఎవరైనా సరే నేరం చేస్తే తనకు ఎలాంటి మినహాయింపులు లేవనీ, చట్టం ముందు అంతా సమానమేనని స్పష్టం చేశారు. బండి భగీరథ్ కేసు విషయంలో ఐదు టీంలు పనిచేస్తున్నాయన్నారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే అంశాన్ని బండి సంజయ్ వ్యతిరేకించినందువల్లే బీఆర్ఎస్ వాళ్లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు ఐపీఎస్ అధికారి కాదనీ, గడీల పాలనకు వ్యతిరేకంగా గణం ఎత్తి ఇప్పుడు అదే గడీల్లో స్వీయ నిర్భంధం చేసుకున్నాడని విమర్శించారు. వ్యవస్థలను పట్టాలెక్కించాల్సిన బాధ్యత తనపై ఉందనీ, దానికోసమే ప్రతి 15 రోజులకు ఒక సారి జిల్లా పర్యటనలకు వెళ్తున్నానని చెప్పారు. నిధుల సమీకరణ పైన ఎక్కువ సమయం కేటాయిస్తున్నాననీ, జడ్పీటీసీ గా ఉన్నప్పుడు ఏ ఇంట్లో ఉన్నానో ముఖ్యమంత్రి అయ్యాక కూడా అదే ఇంట్లో ఉన్నానన్నారు. కష్టపడ్డ నాయకులకే నామినేటేడ్ పోస్టులు ఇస్తున్నామని, పార్టీ టిక్కెట్లు సామాన్యులకు ఇచ్చి గెలిపించుకున్నామని పలు ఉదాహరణలు వెల్లడించారు. ఎవరు అడ్డువచ్చినా మూసీ ని ప్రక్షాళన చేసి తీరతామనీ, ఆ నదిని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేస్తే సామాన్లయినా మిగులుతాయనీ, లేకుంటే బుల్డోజర్లతో తొక్కించేస్తామని హెచ్చరించారు. మూసీని ఆక్రమించిన పేదలకు పక్కా ఇండ్లు, ఇతర ప్రభుత్వ పథకాలు ఉదారంగా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ తీసుకుంటే ఏ కీలు కు ఆ కీలు తీస్తామని హెచ్చరించారు. తాను అనేక విషయాల్లో పూర్తి స్పష్టతతో ఉంటానని చెప్పారు. తన ఆలోచనలపై కొందరికి భిన్నాభిప్రాయాలు ఉండొచ్చనీ, వందశాతం ప్రజలను మెప్పించాలని కోరుకుంటే అసంతృప్తే మిగులుతుందనీ, 60 నుంచి 75 శాతం మంది మన ఆలోచనలను ఆమోదిస్తే అదే అతి పెద్ద విజయంగా చెప్పుకోవచ్చని స్పష్టత ఇచ్చారు. ఆర్టీసీ ఇప్పుడు లాభాల సంస్థగా మారిందనీ, ప్రతినెలా మహాలక్ష్మి స్కీం ద్వారా ఆర్టీసీకి రూ.350 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. ఇది కేవలం మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే కాదనీ, దీనివెనుక అనేక సామాజిక పరిణామ క్రమాలు ఉన్నాయని వివరణ ఇచ్చారు. ఆర్టీసీకి రెండేండ్లలో రూ.10వేల కోట్లు ఇచ్చామన్నారు. 3000 ఈవీ బస్సులను ప్రవేశపెట్టడంతో ద్వారా డీజీల్ రూపంలో ఆర్టీసీ ఖర్చు చేస్తున్న రూ.2000 కోట్లు ఆదా చేస్తామన్నారు. ఈ సందర్భంగా విజన్-2047 డాక్యుమెంట్‌లోని అంశాలను సీఎం ప్రస్తావించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగుందనీ, కానీ తాను ఆశించినట్టు లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగానే అనేక కారణాలతో రియల్ ఎస్టేట్ గ్రోత్ తగ్గిందని చెప్పారు. కొందరు వారసత్వంగా ముఖ్యమంత్రి పదవి వస్తుందని కలలు కన్నారనీ, వారి కలలు చెదిరిపోయేసరికి ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేస్తూ ప్రజల్ని గందరగోళ పరిచే పనులు చేస్తున్నారని పరోక్ష?ంగా బీఆర్ఎస్ నేతల్ని ఉద్దేశించి అన్నారు. డ్రగ్స్ ను కంట్రోల్ చేయడానికి ఈగల్ ఫోర్స్ ను తీసుకువచ్చామనీ, ఫామ్ హౌస్ లో పార్టీలు చేసుకుని దొరికిపోయిన వారు తనను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలి: డివైఎఫ్ఐ




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర కారును తాడుతో లాగుతూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హైదరాబాద్ నగర కార్యదర్శి ఎండీ. జావీద్ మాట్లాడుతూ.. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్ నిల్వలు దేశంలో అపారంగా ఉన్నాయని ధరలు పెంచమని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలియజేసిందని కానీ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన అనంతరం పెట్రోల్ పైన రూ.3, డీజిల్ పైన రూ.3 ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. పెట్రోల్,డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలు దేశాన్ని సంక్షోభం వైపు తీసుకెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరల వలన దేశ ప్రజల పైన నెలకు సుమారు రూ.3600 కోట్లు, సంవత్సరానికి రూ.43 వేల కోట్ల అదనపు భారం పడుతున్నదని అన్నారు. ఇవి కాకుండా పరోక్షంగా మరొక రూ.30 వేల కోట్ల భారం పడనుందని అందోళన వ్యక్తం చేశారు, డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యవసర సరుకులు బియ్యం, ఉప్పు, పప్పు, నూనెలు, కూరగాయలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్,రాజు, జిల్లా నాయకులు సునీల్ పవర్, వీరేందర్,మనోజ్, సైదులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం నీలం కవిత మధు దంపతుల

## ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం


- వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం
- అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా సాగిన వేడుక...
- భారీగా తరలివచ్చిన భక్తజనం, పాల్గొన్న ప్రముఖులు
- గోవింద నామస్మరణతో మారుమోగిన పరిసరాలు











**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయం ఒక మినీ తిరుపతిని తలపించింది. శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఫసల్వాది జ్యోతిర్వాస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి గార్ల ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య గారి పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకకు భక్తజనం పోటెత్తింది. కళ్యాణ మహోత్సవం కోసం చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో సర్వాంగ సుందరంగా భారీ వేదికను తీర్చిదిద్దారు. సిరిసిల్ల నుండి విచ్చేసిన పండిత బృందం ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీనివాసుడు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, విశేష ఆభరణాలతో అలంకరించి వేదికపైకి తీసుకురావడంతో భక్తుల గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగిపోయింది. నీలం కవిత నీలం మధు దంపతులు సంప్రదాయబద్ధంగా పీఠంపై కూర్చుని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన ఈ వేడుకలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి ఘట్టాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ గావించి, ప్రవరను చదివి వినిపించారు. జీలకర్ర బెల్లం ఉంచే సమయానికి భక్తుల హర్షధ్వానాల మధ్య ఆధ్యాత్మిక ఉద్వేగం నెలకొంది. లోక రక్షకుడైన శ్రీనివాసుడు అమ్మవార్ల మెడలో మాంగల్యధారణ గావించిన ఘట్టం భక్తుల కళ్లకు కట్టినట్లుగా సాగింది. నీలం కవిత మధు దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. "శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ కళ్యాణాన్ని నిర్వహించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మానసిక తృప్తిని ఇచ్చిందని వివరించారు. ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల చెంత ఉండి సేవలందిస్తామని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ వేడుకను వీక్షించేందుకు చిట్కుల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ముత్తంగి తో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అంతకుముందు నీలం కవిత మధు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ మెంబెర్ శశికళ యాదవ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పటాన్చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమీషనర్, కౌన్సిలర్లు, పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, ఐ న్ టి యూ సి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కాంగ్రెస్ మండల,బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.





# మహిళ కమిషన్ సభ్యురాలికి బీరంగూడ గ్రామ కమిటీ సన్మానం




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** మహిళ కమిషన్ సభ్యులు గా నియమితులైన బీరంగూడ గ్రామ వాసి శశికలా యాదవరెడ్డి ని బీరంగూడ గ్రామ అధ్యక్షులు అడెల్లి రవీందర్ ఆధ్వర్యంలో శాలువా కాపీ పూల బొకేతో ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా బీరంగూడ గ్రామ అభివృద్ధి విషయంపై వారు చర్చించారు. పార్టీలకు అతీతంగా బీరంగూడ అభివృద్ధి కీ కలిసి కట్టుగా కృషిచద్దామని తెలిపారు. ఈసందర్భంగా శశికలా బీరంగూడ అభివృద్ధి కీ సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీరంగూడ అధ్యక్షులు అడెల్లి రవీందర్ మాజీ కన్సిలర్ అనురుద్ రెడ్డి యాదవ రెడ్డి ప్రధాన కార్యదర్శి చిన్నా వీరేష్ ఉపాధక్షులు సత్యనారాయణ నక్కల కిష్టయ్య కోశాధికారి బంటు శివ కార్యదర్శి బంటు రమేష్ సభ్యులు ఎడ్ల అశోక్ బంటు ప్రవీణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** కార్మిక రంగానికి పెద్దపీటవేస్తూ వారి సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో సారి కార్మిక రంగం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. గుండెపోటుతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే..ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల స్మార్కో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి (35) మూడు రోజుల క్రితం పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం నేపథ్యం కలిగిన కృష్ణారెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం 5 లక్షల రూపాయలు నష్టపరిహారంతో పాటు 50 వేల రూపాయలు అంత్యక్రియల ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం డబ్బులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నేపద్యం నుండి రాజకీయాల్లోకి వచ్చిన తనకు కార్మికుల కష్టనష్టాలు తెలుసునని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్మిక రంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల భద్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా పటాన్చెరు అధ్యక్షులు సుధీర్ రెడ్డి, పాశమైలారం వైస్ చైర్మన్ రాఘవరెడ్డి, ప్రతినిధులు ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, రమణారెడ్డి. లక్ష్మణరావు, సురేష్. రంజిత్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, చంద్రశేఖర్, మధు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిమిషాంబికా దేవిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణన్యూస్** బోడుప్పల్లోని శ్రీ నిమిషాంబికా దేవి అమ్మవారిని కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందాలు వెల్లివిరియాలని, ప్రతి జీవితంలో వెలుగులు నిండాలని హృదయపూర్వకంగా కోరుకున్నట్టు తెలిపారు.

# డీజీపీ సీవీ ఆనంద్ ను

## మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని ఆకాంక్ష శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని విన్నపం తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం, నాయకత్వం, సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని, అత్యధిక జనాభా ఉన్నారని, ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ను కలిసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్డ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువాతో ఆమెను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె రమేష్ ను అభినందించారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని కులంలోని పేదవారు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సాయిబాబా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటరమణ కట్టు గాజుల షోరూమ్ ను ప్రారంభించిన మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనా చారి



**కూకట్ పల్లి మే 16 (వాస్తవ తెలంగాణ )** కట్టు గాజులకు ఎంతో ప్రసిద్ధిగాంచిన వెంకటరమణ కట్టు గాజులు,జువెలర్స్ షోరూమ్ కూకట్ పల్లి కేపి.హెచ్.బి మెట్రో పిల్లర్ 750 దగ్గర 5వ నూతన షో రూమ్ మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కపిల్ రాజ్ లు హాజరై షోరూం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంగారు ప్రియుల కోసం ఎక్కడ దొరకని లేటెస్ట్ మోడల్స్ ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. 100 గ్రాముల్లో అయ్యే హారం వెంకటరమణ కట్టు గాజులు జువెలరీస్లో కేవలం 15 గ్రాములకే దొరుకుతుందని అన్నారు. 20 గ్రాముల్లో అయ్యే చైన్ నాలుగు గ్రాములు తయారు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులకు సులభంగా వారికి నచ్చిన డిజైన్లను కష్టమైజు చేసి ఇచ్చేలా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను సైతం ప్రకటించారు.

# హోటల్ టీ 4 యును ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడిరాజుల్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ 4 యు హోటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. పట్టణంలోని కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారి ఎన్ హెచ్-65 పక్కన హోటల్ను ఏర్పాటు చేశారు.అబ్దుల్ రజాక్ కుటుంబ సభ్యులు ఆధునిక సౌకర్యాలతో హోటల్ను ప్రారంభించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.పులిమామిడి రాజు రిబ్బన్ కట్ చేసి హోటల్ను అధికారికంగా ప్రారంభించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.స్థానిక ప్రజలకు రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంఅభినందనీయమని పులిమామిడి రాజు పేర్కొన్నారు.వ్యాపార రంగంలో యువకులు ముందుకు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.టీ 4 యు హోటల్ ప్రారంభోత్సవం సదాశివపేటలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో ఎండి ఫయాజ్ ఎండి నిసార్, అబ్దుల్ రజాక్ ఎండి అబ్దుల్, మోయిన్ ఎండి.ఇంతియాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.


# కూకట్ పల్లి లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**కూకట్ పల్లి మే 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమిత్ర నగర్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నటు విశ్వనియా సమాచారం మేరకు మే 15 శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో పై అధికారుల సూచనల మేరకు , పోలీసు బృందం పంచ సాక్షులు క్లూస్ టీమ్తో కలిసి ఆ ప్రదేశంలో దాడి నిర్వహించింరు పోలీసుల వివరాల ప్రకారం దాడి సమయంలో మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఇద్దరు వ్యక్తులు గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు, మరో నలుగురు వ్యక్తులు అక్కడ గంజాయి సేవిస్తున్నట్లు తెలిపారు అరెస్టు చేసిన వారిలో ఇద్దరూ విక్రయిదారులు మొహమ్మద్ సమీర్ (24 )ఇల్లూరి దీపక్ (24 ) నలుగురు వినియోదారులు, అగ్రహారపు గోపీ (22 ) నాను విష్ణు విజయాత్ (22 )మాచ యోగేష్ (24 )మద్దూరి శివ కుమార్ (24 ) నిందితుల వద్ద నుండి మొత్తం 2 కిలోల 200 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం చేసుకొని, వారిని కస్టడీ రిమాండ్ తరలించారు.

# రాంపల్లి డబుల్ బెడ్రూమ్ లలో వివిధ దేవాలయా స్థలాల సమస్యలపై వినతి పత్రం..




**వాస్తవ తెలంగాణ న్యూస్/**మేము అర్ ఆర్ ఆర్ టి ఆర్ వి వెల్ఫేర్ ఫౌండేషన్, రాంపల్లి డబుల్ బెడ్రూమ్ తరఫున తెలియజేస్తున్నాము. శనివారం రాంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో దేవాలయం, మసీదు, చర్చ్ మరియు సేవాలాల్ దేవాలయం స్థలాల పెండింగ్ సమస్యల గురించి కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించాము. ఈ విషయంపై మెద్చల్--మల్కాజిగిరి కలెక్టర్ కి మరియు అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశాము. వారు సానుకూలంగా స్పందించి, వెంటనే స్థల పరిశీలన చేసి అనుమతులు ఇవ్వడానికి ఈ విషయాన్ని కీసర తహసీల్దార్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాంపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్ , జనరల్ సెక్రటరీ కంపల్లి రవి , కమిటీ సభ్యులు తోట మోహన్ , లక్ష్మణ్ యాదవ్ మరియు 23వ బ్లాక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. మన కాలనీలో అన్ని మతాల ప్రజలకు అవసరమైన ప్రార్థనా స్థలాలు త్వరలోనే అనుమతులు పొందాలని ఆశిస్తున్నాము. రాంపల్లి డబుల్ బెడ్ రూం స్థానికులు తెలిపారు.



# వడ్డెర సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తా చైర్మన్ రేణుక నారాయణ

**హైదరాబాద్, మే 16 (వాస్తవ తెలంగాణ )** తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన గుంజ రేణుక నారాయణను జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూల బొకేలు, శాలువాలతో గుంజ రేణుక నారాయణను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుంజ రేణుక నారాయణ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వడ్డెర యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం, రుణాలు, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వెనుకబడిన వడ్డెర కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డెర సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలపడే విధంగా కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ వడ్డెర సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ అభివృద్ధి కోసం కేవలం పదవులు సరిపోవని, సేవాభావంతో పని చేసినప్పుడే వడ్డెర జాతికి నిజమైన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ గౌరవ అధ్యక్షుడు లోకనాథం, జాతీయ వడ్డెర సంఘం యువజన నాయకులు వేముల భరత్, మల్లేకృష్ణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, శివమ్మ, నారాయణ, సోమన్న, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, కృష్ణ, బొంత శ్రీను, పల్లపు నర్సింగ్ రావు, గుంజ రమేష్ యువజన నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





